## గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించిన ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్.28.

రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ మార్కెట్ యార్డులు పని చేయాలి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములి

గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించిన ఎమ్మెల్యే...

యార్డు ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు... వినియోగంలో లేని గోడౌన్లు గుర్తింపు

నిరుపయోగంగా ఉన్న ప్రాంతాలను ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని సూచన







రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ మార్కెట్ యార్డులు పనిచేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అదేవిధంగా ఆదాయం సమకూరే మార్గాలపై కూడా దృష్టిపెట్టాలని అధికారులకు ఆయన సూచించారు.

గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం పర్యటించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మరియు మార్కెట్ యార్డ్ అధికారులతో కలిసి యార్డు ప్రాంగణ మంతా కలియ తిరుగుతూ పరిశీలించారు.

యార్డు ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు, నిరుపయోగంగా గోడౌన్లు, షెడ్లు ఉండడాన్ని గుర్తించారు. అనంతరం భూసార పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి.... అక్కడ ఉన్న ఆధునిక యంత్ర సామాగ్రి పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.

అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... సీఎం చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా మార్కెట్ యార్డుల ద్వారా రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతుల ప్రయోజనాలు, వారి అభ్యున్నతి లక్ష్యంగా నియోజకవర్గంలో ఉన్న రెండు మార్కెట్ యార్డులు పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు.

యార్డు ప్రాంగణంలో ఖాళీగా ఉన్న స్థలంలో రైతు బజార్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. సమీపంలోనీ టిడ్కో మరియు ఎన్టీఆర్ కాలనీలో వేలాదిమంది ప్రజలు నివసిస్తున్న దృష్ట్యా రైతు బజార్ ఏర్పాటుచేస్తేవారికిఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. అదేవిధంగా నిరుపయోగంగా ఉన్న గోడౌన్లు, మరియు షెడ్లు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే కార్యక్రమాలకు అందించే అవకాశాలపై దృష్టి పెడతామన్నారు.

ఈ విధానాల ద్వారా ప్రజలకు మేలు జరగడంతో పాటుగా, యార్డ్ కు ఆదాయం చేకూరి రైతులకు మరింత ప్రోత్సాహకాలు అందించే వేసులుబాటు కలుగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చాట్రగడ్డ రవి, డైరెక్టర్ ఎండి రషీద్ బేగ్, కార్యదర్శి బి. సౌజన్య, ఏ డి ఎం నిత్యానందం, వ్యవసాయ శాఖ ఏడిఏ రమాదేవి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు,కడియాలగణేష్,మార్కెటింగ్‌శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐ.టి.ఐ కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు

జనసముద్రం న్యూస్,జూన్.28.
గుడివాడ ప్రతినిధి.

గుడివాడ డి.ఎస్.పి ధీరజ్ వినీల్ ఆదేశాలు ప్రకారంగుడివాడ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన, మత్తు పదార్థాలు, కాల్ మనీ మొదలగు అంశాల గురించి గుడివాడట్రాఫిక్ ఎస్ఐ పి.నాగరాజు విద్యార్థులకు అవగాహన సదస్సులో వివరించినారు.

ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు

ఐటిఐ కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ మరియు రెగ్యులేషన్స్ గురించి వివరిస్తూ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి వాహనాలు నడపాలని, మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడ్, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని



తెలియజేచినారు.

డ్రగ్స్ పై అవగాహన కల్పించి విద్యార్థులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు సేవించిన ఎడల అనారోగ్యంతో బాధపడటమే కాకుండా మత్తు పదార్థాలు సేవించిన వారిపై పోలీస్ కేసులు బుక్ చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తారని, కావున విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని తెలియపరస్తూ మరియు మత్తు పదార్థాల గురించి సమాచారం తెలిసినయెడలపోలీస్‌వారికితెలియపరచవలసినది గా కోరినారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్ ఈజీ మనీ కి అలవాటు పడి యాప్ లు గాని, లింకులు గాని క్లిక్ చేయరాదని, సైబర్ సెక్యూరిటీ పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్యలు ఎదురైనపుడు 1930 కాల్ గురించి, డయల్ 112 కాల్ ఉపయోగం, వాటి వినియోగం గురించి అవగాహన కల్పించినారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ పి నాగరాజు ఏఎస్ఐ, రత్న రాజు , ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు..

## ఉచిత దంత శిబిరం హుస్సేన్ నగర్ లో. ఫేస్ డెంటల్ హాస్పిటల్








( జనసముద్రం న్యూస్ మల్లాపూర్ మండల రిపోర్టర్)

డాక్టర్ మిర్జా ఇనాయత్ బైగ్ . ఫేస్ డెంటల్ హాస్పిటల్ జగిత్యాల ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల్ హుస్సేన్ నగర్ లో శుక్రవారం మధ్యాహ్నం ఒకటిన్నర నుండి 5 గంటల వరకు. వైద్యం అందించారు దాదాపు 50 పేషెంట్లకు చికిత ఉచితగా చేసిన డాక్టర్ మిరజా ఇనాయత్ బైగ్, డాక్టర్ నూర్జహాన్. మొహమ్మద్ బిలాల్.తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ హైదర్. సయ్యదాస్ హస్సన్. పేషెంట్లు పాల్గొన్నారు